ఉపాధ్యాయులకు శిక్షణ

ఓదెల, ఆగస్టు 5: ఓదెల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మూడు మండలాల తెలుగు ఉపాధ్యాయులకు సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఓదెల, కాల్వశ్రీరాంపూర్, పెద్దపల్లి మండలాల తెలుగు ఉపాధ్యాయులకు నేషనల్ అచీవ్మెంట్ సర్వేపై శిక్షణ కొనసాగింది. ఇందులో హెచ్ఎం పద్మ మాట్లాడుతూ ఈ సంవత్సరం నవంబర్ చివరలో జరిగే జాతీయ స్థాయి సాధన పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని కోరారు. జాతీయ స్థాయి సాధన సర్వే గురించి పానెల్ బోర్డ్ ద్వారా ఆరు, తొమ్మిదో తరగతి తెలుగు భాషలో నమూనా పరీక్ష పత్రాలను ఆర్పీలు వివరించారు. సమావేశానికి ఏఎంఓ షేక్ సదర్శించి ఎఫ్ ఎల్ ఎన్, ఎల్ఐపీ మరియు జాతీయ సాధన సర్వే పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్పీలు తిరుపతి, వాసంతి తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

సుల్తానాబాద్, ఆగస్టు 5: సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా శోభాశంకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ సీడీఎంఏ మిషన్ డైరెక్టర్ మెప్మాలో పనిచేస్తున్న శోభాశంకర్‌ను సుల్తానాబాద్‌కు బదిలీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ ఇటీవల కరీంనగర్‌కు బదిలీపై వెళ్లారు. కమిషనర్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మల్లన్న ఆలయంలో శ్రావణ వేడుకలు

ఓదెల, ఆగస్టు 5: శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని ఓదెల మల్లికార్జునస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు దూపం వీరభద్రయ్య పేర్కొన్నారు. శ్రావణ మాసం సందర్భంగా ప్రతి రోజు తమ పేర్ల మీద అభిషేకం చేయించాలకునే భక్తులు రూ.2వేలు ఆలయంలో చెల్లించాలని కోరారు. ఈ నెల 29న లక్ష బిల్వార్చన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. వచ్చే భక్తులకు సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు.

ధర్మారం యువతికి డాక్టరేట్

ధర్మారం, ఆగస్టు 5 : మండల కేంద్రానికి చెందిన ధ్యాగేటి సంధ్యారాణి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఎంబీఏ పూర్తి చేసిన సంధ్యారాణి బిజినెస్ మేనేజ్మెంట్ సబ్జెక్టులో మ్యానుఫాక్చరింగ్ కంపెనీలలో ఆటోమేషన్ వల్ల ఉద్యోగులపై ప్రభావం అనే అంశం మీద రీసెర్చ్ చేశారు. హైదరాబాదులో ఉస్మానియా యూని వర్సిటీలో డాక్టరేట్ అందుకున్నారు. సంధ్యారాణి ప్రస్తుతం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783-All
WANTED
★ప్రముఖ కార్పొరేట్ కాలేజ్ నందు పని చేయుటకు మార్కెటింగ్ అనుభవంగల యువతీ యువకులు కావలెను. జీతం: 35K+TA, అర్హత: గ్రాడ్యుయేషన్, ఏరియా: కరీంనగర్ మరియు పరిసర ప్రాంతాలవారు సంప్ర: 7731069689.
NT-332611
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పెద్దపల్లి : ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

మంథని : మాట్లాడుతున్న ఆర్డీవో హనుమా నాయక్

కాల్వశ్రీరాంపూర్: ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి

- స్వచ్ఛదనం - పచ్చదనం ప్రారంభోత్సవంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, ఆగస్టు5: స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాలను నిత్యం పక్కాగా నిర్వహించి రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం, అవగాహన ర్యాలీని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీతో కలిసి కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో పట్టణంలోని పలు పాఠశాల విద్యార్థులు, మెప్మాలు,ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, కళాకారులు, స్వచ్ఛంద సేవా సంస్థల బాధ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పారిశుద్ధ్య నిర్వహణ, గ్రీనరీ పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఈనెల 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంపై పలు పాఠశాలల్లో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జూనియర్ కళాశాల మైదానంలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ కే ప్రమోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, మేనేజర్ శివప్రసాద్, ఏఈ సతీశ్, కౌన్సిలర్లు, కో –ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు5: మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛదనం–పచ్చదనంపై అధికారులు ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహనాచారి, ఎంపీవో గోవర్ధన్, ఏపీవో మంజుల, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

ఓదెల, ఆగస్టు 5: మండలంలో స్వచ్ఛదనం–పచ్చదనం ర్యాలీలు నిర్వహించారు ఓదెలలోని కేజీబీవీ, జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణను మండల స్పెషల్ ఆఫీసర్, జడ్పీ డిప్యూటీ సీఈఓ సంధ్యారాణి పరిశీలించారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో తిరుపతి, ఎంపీవో షబ్బీర్‌పాషా, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

జూలపల్లి, ఆగస్టు 5 : మండలంలో స్వచ్ఛదనం–పచ్చదనం అవగాహన ర్యాలీలు తీశారు. గ్రామాల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. మండల ప్రత్యేకాధికారి శంకర్, తహసీల్దార్ బషీరొద్దీన్, ఎంపీడీవో పద్మజ, ఎంపీవో అనిల్‌రెడ్డి, ఏపీవో సదానందం, ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌రూరల్: గర్రెపల్లిలో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

ఎలిగేడు, ఆగస్టు 5 : మండలంలోని అన్ని జీపీల్లో 'స్వచ్ఛదనం–పచ్చదనం' కార్యక్రమాలు ప్రారంభించారు. మండల ప్రత్యేకాధికారి భాస్కర్, తహసీల్దార్ స్వర్ణ, ఎంపీడీవో భాస్కర్‌రావు, ఎంపీవో జీవీ మహేశ్వర్‌రావు, ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 5: మండలంలోని సబ్బితంలో మొదటి స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని పెద్దపల్లి ఆర్డీవో, మండల ప్రత్యేకాధికారి బొడ్డుల గంగయ్య ప్రారంభించారు. ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్, ఎంపీవో ఎండీ ఫయాజ్, ఏపీవో రమేశ్ బాబు, మండల ప్రత్యేకాధికారి రాజ్యలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ ఇండ్ల రమేశ్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్/సుల్తానాబాద్ రూరల్, ఆగస్టు 5 : పట్టణంతో పాటు మండలంలో స్వచ్ఛదనం– పచ్చదనం ర్యాలీలు నిర్వహించారు. పలు చోట్ల మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు, కమిషనర్ శోభాశంకర్, వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమతకృష్ణ, మండల ప్రత్యేక అధికారి జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, కౌన్సిలర్లు, మేనేజర్ అలీమొద్దీన్, డాక్టర్ శ్రీజ, సింధూజ, కార్యదర్శులు అంగన్ వాడీ కార్యకర్తలు ఉన్నారు.

ధర్మారం, ఆగస్టు 5: మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛదనం–పచ్చదనం నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారులు మొక్కలు నాటారు. ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ రజిత, ఎంపీవో రమేశ్, ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు ఉన్నారు.

కోల్‌సిటీ/జ్యోతినగర్, ఆగస్టు 5: రామగుండంలోని 30వ డివిజన్‌లో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని మేయర్ బంగి అనిల్‌కుమార్ ప్రారంభించారు. 9వ డివిజన్‌లో కార్పొరేటర్ జనగామ కవిత ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో మేయర్ పాల్గొన్నారు. ఆయా డివిజన్లలో కార్పొరేటర్లు ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్, కార్పొరేటర్లు రాకం లత దామోదర్, వేగోళపు రమాదేవి శ్రీనివాస్ గౌడ్, ఎండీ ముస్తఫా, పెద్దెల్లి తేజస్వీ ప్రకాశ్, ఆయా వార్డుల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జ్యోతినగర్, ఆగస్టు 5: ఎన్టీపీసీలో స్వశక్తి సంఘాల మహిళలతో నిర్వహించిన ర్యాలీని కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ ప్రారంభించారు. ఇక్కడ మున్సిపల్ సిబ్బంది, స్వశక్తి మహిళలు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

మంథని, ఆగస్టు 5: మంథని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని ఆర్డీవో హనుమానాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేశ్ రెడ్డి ప్రారంభించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొండ శంకర్, కౌన్సిలర్లు, ఆర్పీలు, పాల్గొన్నారు.

మంథని రూరల్, ఆగస్టు5: మండలంలోని చిల్లపల్లిలో జడ్పీసీఈవో నరేందర్, డీఎల్పీవో సతీశ్ కుమార్, వెంకటాపూర్‌లో ఎంపీడీవో పూర్ణచందర్ స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కార్యదర్శులు అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ముత్తారం, ఆగస్టు 5: మండలంలోని 14 జీపీల్లో అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఇక్కడ ఎంపీడీవో లలిత, కార్యదర్శులు,అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

రామగిరి, ఆగస్టు 5: మండలంలోని అన్ని గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి, డీపీవో ఆశాలత, ఎంపీడీవో శైలజ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్, ఆగస్టు 5: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల నుంచి బస్టాండ్ వరకు విద్యార్థులతో కలిసి అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఇక్కడ మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో సురేశ్, ఎంపీవో భాస్కర్, ఏపీఎం శైలజా శాంతి, కార్యదర్శి తిరుపతి, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, మహిళలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పంట రుణ లక్ష్యం వంద శాతం పూర్తి చేయాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, ఆగస్టు5: పంట రుణ లక్ష్యం వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష బ్యాంకర్లకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో రైతు రుణమాఫీ, ఇందిరా మహిళా శక్తి, తదితర అంశాల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జేఅరుణ శ్రీతో కలిసి కలెక్టర్ బ్యాంకర్లతో డీసీసీ ,డీఎల్ఆర్‌సీ సమావేశం ద్వారా సమీక్షించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 1864 కోట్ల పంట రుణ లక్ష్యానికి గానూ జూన్ చివరి నాటికి దాదాపు రూ. 154 కోట్ల రుణాలు అందించామని అధికారులు తెలిపారు. జూలై నాటికి 948 స్వశక్తి సంఘాలకు రూ. 81.25కోట్లు , మెప్మా కింద 91 సంఘాలకు 10 .63 కోట్లు బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. రూ. 2 లక్షల రుణమాఫీలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రెండు విడుతల్లో రూ. లక్షన్నర వరకు ఉన్న రైతుల రుణాలను మాఫీ చేస్తూ నిధులు విడుదల చేసిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 42,965 మంది రైతులకు దాదాపు రూ. 271 కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకాన్ని ప్రారంభించిందని, దీనికోసం వచ్చే ఐదేళ్ల పాటు రూ.13 వేల కోట్లు నిధులను కేటాయించారని తెలిపారు. సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్, డీఆర్డీవో రవీందర్ పాల్గొన్నారు.

ఆదాయ వనరులు సృష్టించాలి

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణాలతో మహిళలు ఆదాయ వనరులను సృష్టించాలని లెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా మహిళా సమాఖ్య భవనంలో ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాంపై నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో మహిళా సంఘాల ద్వారా 500 పాడి పశువుల యూనిట్లకు రూ. 4. 50 కోట్ల పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఆసక్తి అర్హత కలిగిన మహిళ సంఘాలచే వీటిని ఏర్పాటు చేయించి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. జిల్లాలో 27 నూతన మీ సేవా కేంద్రాలను మహిళలచే ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమావేశంలో డీఆర్‌డీవో రవిందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఆర్జీలకు ప్రాధాన్యం

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు జేఅరుణ శ్రీ, జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వారు పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

వెస్ట్ బెంగాల్‌లో ఎన్టీపీసీ ఆర్‌జేపీసీ సమావేశం

జ్యోతినగర్, ఆగస్టు 5: ఎన్టీపీసీ ఉద్యోగుల సమస్యలపై మంగళవారం ఎన్టీపీసీ సదరన్ రీజియన్ స్థాయి 32వ రీజినల్ జాయింట్ ప్రొడక్టువిటీ కౌన్సిల్(ఆర్‌జేపీసీ) సమావేశం మంగళవారం వెస్ట్ బెంగాల్‌లోని డార్జిలింగ్‌లో జరిగింది. ఎన్టీపీసీ ప్రాజెక్టుల పనితీరు, ఉద్యోగుల సమస్యల జరిగిన ఈ సమావేశంకు ఎన్టీపీసీ సదరన్ రీజియన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ప్రేమ్‌ప్రకాశ్, రీజియన్ పరిధిలోని రామగుండం ఎన్టీపీసీ, సింహాద్రి, కుడిగి, కాయకుళం, వల్లూరు, ఎస్ఆర్‌హెచ్‌క్యూ ప్రాజెక్టులకు చెందిన హెచ్ఓడీలు, గుర్తింపు సంఘం ప్రతినిధులు హాజరై ఆయా ప్రాజెక్టుల్లో నెలకొన్న ఉద్యోగులు సమస్యలపై చర్చించారు. వర్క్‌మెన్ నియామకాలను చేపట్టాలని చర్చించారు. రామగుండం, తెలంగాణ ప్రాజెక్టు నుంచి ఎన్టీపీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కేదార్ రంజన్‌పాండు, ఏజీఎం హెచ్ఆర్ బిజోయ్‌కుమార్ సిక్దర్, గుర్తింపు సంఘం మూజ్దూర్ యూనియన్ ప్రతినిధులు ఆరెపల్లి రాజేశ్వర్‌రావు, వేముగంటి యుగేందర్‌రావు, బీఎంఎస్ నుంచి సాగర్‌రాజు హాజరు కాగా మజ్దూర్ యూనియన్ ప్రతినిధులు రామగుండం ఎన్టీపీసీ ఎజీఎం హెచ్ఆర్‌కు ఇక్కడి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ప్రాజెక్టు ఓఅండ్ఎం విభాగంలో వర్క్‌మేన్ ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, ఇటీవల తెలంగాణ ప్రాజెక్టు విజయవంతం, 2600మెగావాట్ల రామగుండం ప్రాజెక్టు 40 వసంతాల పూర్తితో ఉద్యోగులకు గోల్డ్ క్యాయిన్స్ బహుకరణ, క్రచ్ సౌకార్యం, ఎన్టీపీసీ దవాఖానలో స్కిన్, ఈఎన్‌టీ స్పెషలిస్ట్ వైద్యుల నియామకాలు, ఐటీఐ పూర్తి చేసిన ఉద్యోగులకు డబ్ల్యూ 0 నుంచి డబ్ల్యూ 2 వరకు క్యారియర్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం, జూనియర్ ఆపరేటర్‌గా ప్రమోట్ చేయాలని వారు వినతిపత్రం అందజేసి విన్నవించారు.

నేడు పందెం కోళ్లకు వేలం పాట

కమాన్‌పూర్, ఆగస్టు 5: మండలంలోని పెంచికల్‌పేటలో గత నెల 27న కోడి పందేలు ఆడుతుండగా పట్టుబడిన రెండు పందెం కోళ్లకు మంగళవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో వేలం నిర్వహించనున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఉదయం 11 గం.లకు జరిగే ఈ వేలంలో ఆసక్తి న్న వారు పాల్గొని కోడి పుంజులను కైవసం చేసుకోవచ్చని తెలిపారు.

ఫేక్ ఫోన్ పేతో మోసం

మంథని, ఆగస్టు 5: నకిలీ ఫోన్ పే యాప్ ద్వారా మోసాలకు పాల్పడుతున్న యువకుడిని మంథని పోలీసులు పట్టుకున్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లికి చెందిన రాజ్‌కుమార్ ఈజీ మనీకి అలవాటు పడ్డాడు. ఫేక్ ఫోన్ పే యాప్‌తో మంథనిలోని త్రినేత్రి ఆన్‌లైన్ షాపులోని స్కానర్‌కు డబ్బులు పంపించాడు. ఆన్‌లైన్ ద్వారా రూ. 500లు చెల్లించానని, డబ్బులు ఇవ్వాలని కోరాడు. తన ఖాతాలోకి డబ్బులు జమ కాక పోవడంతో అనుమానం వచ్చిన షాపు నిర్వాహకుడు అంబటి సాయి తన స్నేహితుల సాయంతో అది ఫేక్ యాప్ అని నిర్ధారించుకొని రాజ్‌కుమార్‌ను పట్టుకున్నాడు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు నిందితుడిని ఠాణాకు తలించారు. 15 రోజుల క్రితం కూడా ఓ వృద్ధురాలిని నకిలీ ఫోన్ పే యాప్ ద్వారా మోసం చేసి రూ. 6వేల నగదును కాజేయగా, తాజాగా ఈ ఉదంతం బయటికి రావడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

వివాహిత మృతి

- నలుగురిపై కేసు నమోదు

పెద్దపల్లి రూరల్, ఆగస్టు5: ముత్తా రం గ్రామానికి చెందిన బాలసాని నవ్యశ్రీ(35) సోమవారం మృతి చెందగా తల్లి పులి లక్ష్మి ఫిర్యాదు మేరకు ఆమె భర్త, కుటుంబసభ్యులపై కేసునమోదు చేసినట్లు పెద్లపల్లి ఎస్ఐ లక్ష్మణ్ రావు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. ముత్తార గ్రామానికి చెందిన బాలసాని నవ్యశ్రీ భర్త జంపయ్య కొంతకాలంగా అదే గ్రామానికి చెందిన మరో మహిళతో వివాహేతర సంబంధం నెరుపుతున్నాడు. దీంఈతో పలుమార్లు పంచాయితీలు కూడా జరిగాయి. భర్త తన కళ్లముందే మరో మహిళతో వివాహేతర సంబంధం నెరపుతుండడంతో మనోవేదనకు గురైన నవ్యశ్రీ గత నెల 14న పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించింది. విషయం తెలుసుకున్న కటుంబసభ్యులు నవ్యశ్రీని దవాఖానకు తరలించి చికిత్స చేయించారు. నవ్యశ్రీ ఆరోగ్యం మెరుగు పడడంతో ముత్తారానికి తీసుకొచ్చారు. ఉన్నట్టుండి నవ్యశ్రీ సోమవారం తెల్లవారుజామున మృతి చెందడంతో అనుమానం వచ్చిన మృతురాలి తల్లి, ఇతర కటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అనుమానాస్పద మృతిగా ఫిర్యాదు చేశారు. మృతురాలికి భర్త జంపయ్యతో పాటు ఇద్దరు కుమారులున్నారు. ఆమె తల్లి రామగిరి మండలం లద్నాపూర్‌కు చెందిన పులి లక్ష్మి ఫర్యాదు మేరకు భర్త జంపయ్య, అత్తమామలు స్వామి, శంకరమ్మలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వాగులో పడి రైతు మృతి

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 5: పెద్దబొంకూర్ గ్రామానికి చెందిన మిట్టపల్లి రాజేశం(45) ప్రమాద వశాత్తు సమీప హుస్సేన్‌మియా వాగులో పడి మృతి చెందాడు. పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్ రావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సోమవారం ఉదయం వ్యవసాయ పనుల కోసం పొలానికి వెళ్లిన రాజేశం తిరిగి ఇంటికి రాలేదు. అనుమానం వచ్చిన కుటుంబసభ్యులు అతని కోసం పొలం వైపు వెళ్లారు. హుస్సేన్ మియా వాగులో ఇసుకకోసం తవ్విన గుంతలో శవమై కనిపించడంతో కుటుంబస సభ్యులు బోరున విలపించారు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. మృతునికి భార్యమహేశ్వరితో పాటు కుమార్తె ఉన్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

అనారోగ్యంతో కాంగ్రెస్ నాయకుడు మృతి

ముత్తారం, ఆగస్టు 5: మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బాలసాని మొగిళి (55) అనారోగ్యంతో మృతి చెందాడు. వారం నుంచి తీవ్ర జ్వరం తో బాధపడుతూ కరీంనగర్‌లో చికిత్స పొందుతున్న ఆయనకు రక్త కణాలు తగ్గడంతో పరిస్థితి విషమించింది. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తీసుకవెళ్లాలని వైద్యులు సూచించారు. ఈ క్రమంలో హైదరాబాద్‌కు తరలిస్తుండగా పరిస్థితి విషమించి మార్గమధ్యలో మృతి చెందాడు. అందరికి సుపరిచితుడైనా మొగిళి మరణించడంతో మండల కేంద్రంలో విషాదచాయలు అలుముస్నాయి. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

'స్వచ్ఛదనం-పచ్చదనం'కు తొలిరోజే చుక్కెదురు

కోల్‌సిటీ, ఆగస్టు 5: రామగుండం నగర పాలక సంస్థ 12వ డివిజన్ కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్, డివిజన్ ప్రజలు 'స్వచ్ఛదనం–పచ్చదనం' కార్యక్రమాన్ని బహిష్కరించారు. రామగుండం నగర పాలక సంస్థలో తొలి రోజే స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో అధికారులకు చేదు అనుభవం ఎదురైంది. ఈ సందర్భంగా కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ డివిజన్ ప్రజలతో కలిసి నిరసన తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఏలాంటి నిధులు కేటాయించకుండా, కనీసం చెత్త తీసుకపోవడానికి ట్రాక్టర్ కూడా లేదనీ, తమ డివిజన్‌లో కొద్ది రోజులుగా బ్లీచింగ్ పౌడర్‌కు కూడా దిక్కు లేదనీ, పచ్చదనం కోసం మొక్కలు లేవు, పిచ్చి మొక్కలను తొలగించే నాథుడు లేడు.. వర్షపు నీరు ఆగితే కాలువల్లో పూడికతీత లేదు. కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఒక ఐదు రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తామంటే కుదరదని పేర్కొన్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే తాండవిస్తున్నా ఇన్ని రోజులుగా పట్టించుకోకుండా ఇప్పుడు వచ్చి ఒరగబెట్టేదేమిటని ప్రశ్నించారు. రామగుండం కార్పొరేషన్‌లో ప్రజాపాలన పూర్తిగా గాడి తప్పిందనీ, ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ప్రజాప్రతినిధులు టూర్లకే పరిమితం అవుతున్నారని, పాలన వ్యవస్థ పూర్తిగా అటకెక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ

మంథని, ఆగస్టు 5: కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించిన నేషనల్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో మంథని జేకేఏ షోటోఖాన్ కరాటే అకాడమీ క్రీడాకారులు 20 మంది ప్రతిభ చూపారు. పలు విభాగాల్లో హాసిని, బేర ఆదిత్య తేజ, బొడ్డేల్లా ఇంద్రాణి, రాగుల సహస్ర, హాసిని, రాఘవ, అన్ను, సేపూరి మణిదీప్, శ్రావ్య, రోహిత్, కుంట సాయి ప్రణవి, భవ్య శ్రీ, అనుపమ, వడ్లకొండ శ్రీనిత, లక్ష్మణ్, బహుత్ ఉన్నతి, రాతిపల్లి హన్విత, శివాకశి, స్వరమైలు బంగారు, వెండీ, బ్రాంజ్ మెడల్స్ సాధించారని ఇన్‌స్ట్రక్టర్ కొండ్ర నాగరాజు తెలిపారు. ఈ మెడల్స్ సాధించిన విద్యార్థులను జేకేఏ సౌత్ జోన్ ఇన్‌చార్జి రాపోలు సుదర్శన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, పెద్దపల్లి జిల్లా ఏస్‌జీఫ్ సెక్రెటరీ కొమురోజు శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా కరాటే మాస్టర్స్